# ఇటు వరుణుడు ! అటు దేవేంద్రుడు !!

## ● చలించని చంద్రుడు ● చిమ్మచీకట్లో సుడిగాలి పర్యటన



తూముకొండ గ్రామంలో జోరువానలో తడుస్తూ ప్రసంగిస్తున్న చంద్రబాబు

మూడోరోజు మీకోసం పర్యటనకు ఉదయం నుంచే అవాంతరాలు ఎదురైనా చంద్రబాబు చలించలేదు. ఉదయం వరుణుడి వర్షం ... మధ్యాహ్నం దేవేంద్రుడి వ్యవహారం చంద్రుడికి కొంత తలనొప్పి తెప్పించినా ... ఆయన మావోయిస్టుల ప్రాంతాల్లోనూ సాహసంగా ముందుకు సాగిపోయారు. తెదేపా అగ్రనేత దేవేందర్ గౌడ్ రాజీనామా వ్యవహారంపై ఇటు మీడియాకు సమాధానాలిస్తూ ... అటు నేతలతో సమీక్షిస్తూ క్షణం తీరిక లేకుండా గడిపారు. మూడోరోజు చంద్రబాబు మావోయిస్టు కోటలైన పాతపట్నం ... మెళియాపుట్టి ... మందస ... పలాస ... సోంపేట మండలాల్లో మీకోసం దిగ్విజయంగా పూర్తిచేశారు.

**న్యూస్‌టుడే-శ్రీకాకుళం, మెళియాపుట్టి**

మూడోరోజు మీకోసం పర్యటనలో చంద్రబాబు అన్ని వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. మెళియాపుట్టి మండలంలో తిడ్డిమి గ్రామంలో వృద్ధ దంపతుల దగ్గరకు వెళ్లి కళ్లద్దాలు అందజేశారు. సుందరాడ గ్రామంలో రాజుల నాయుడు అనే రైతుతో మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు సక్రమంగా అందుతున్నాయా? అంటూ ఆరా తీశారు. వరికి రూ.వెయ్యి మద్దతు ధర ఇచ్చేలా పోరాడతామని స్థానిక రైతులకు హామీ ఇచ్చారు. మాకన్నపల్లి కూడలి వద్ద పల్లా బలరాం గొర్రెల కాపరి దగ్గరకు వెళ్లారు. కుక్క కాటు వల్ల మృతిచెందిన రెండు గొర్రెల్ని పరిశీలించారు. జన్మభూమి కార్యక్రమంలో నట్టల నివారణ మందు పంపిణీ చేసే వాళ్లం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గొర్రెల కాపరుల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పెద్దపద్మాపురంలో తాగునీటి ఎద్దడిపై మహిళలు చేసిన ఫిర్యాదును విన్నారు. మెళియాపుట్టిలో ఇటుకలబట్టీ దగ్గరకు వెళ్లారు. అక్కడ ఇటుకల తయారీపైనే ఆధారపడిన 30 కుటుంబాల వారితో మాట్లాడారు. ఇటుకల తయారీ విధానం అడిగి తెలుసుకున్నారు. వారికి పది పైసల వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చేందుకు కృషిచేస్తామన్నారు. ఇటుకలు తయారీకి ప్రత్యేక షెడ్డులు నిర్మిస్తామని చెప్పారు. ఇలా చంద్రబాబు అన్ని వర్గాల ప్రజల్ని పలకరించారు. ఒక పక్క తమ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ

(మిగతా 15వ పేజీలో)



పెద పద్మాపురంలో పశువుల కాపరితో మాట్లాడుతున్న బాబు